# పార్టీ సిద్ధాంతం కోసం కష్టపడే వారే బిజెపి కార్యకర్తలు

- సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

తిమ్మాపూర్, అక్టోబర్ 18 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన బిజెపి ముఖ్య నాయ కులు, పార్టీ శ్రేణుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎడ్ల జోగి రెడ్డి, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు ఉచిత కరెంటు అనే వాగ్దానం కాని, సంక్షేమ పథకాల హామీలు, అమలు కాని అసత్యపు వాగ్దానాలు అనితాను స్వయంగా సమావేశంలో మాట్లాడు తున్న సవయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం జరిగింది. ఇదే తరహా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ప్రతిరోజు జరుగుతున్నా యని ప్రజలు గమనించా లన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో సర్పంచ్, జడ్పిటిసి, డ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, విప్‌గా పదవులు నిర్వహించానని తెలి పారు.తనకు మొదటి నుండి తిమ్మాపూర్ మండల ప్రజలు వెన్ను దన్నుగా ఉండి ఎంతో సహకరించాలని, అదే స్ఫూర్తితో ఇక ముందు కూడా మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు అదే స్ఫూర్తిని కొనసాగిం చాలని కోరారు. దళిత రిజ ర్వేషన్ అయిన మానకొండూరు నియోజక



వర్గంలో దళిత నాయకుడు, ప్రస్తుత ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దళితులకు చేసింది ఏమీ లేదని దళిత ద్రోహిగా మిగిలిపోయాడని, అంబే ద్కర్ వారసుడిని అని చెప్పుకుంటున్న రసమయి అధికార పార్టీలో ఎమ్మె ల్యేగా ఉండి కూడా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నోచుకోకపోవడం బాధాకరమని, నియో జక వర్గంలోని దళితులకు ఏమి లబ్ధి చేకూర్చావో, ప్రతి గ్రామంలో అర్హులై న వారికి దళిత బంధు ఎంత మందికి ఇచ్చావో, అదే విధంగా సంక్షేమ పథకాలు అయినా బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్ లు, గృహలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులకు ఎంతమందికి ఇచ్చావో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. వచ్చే 48 గంటల్లో పత్రికా ముఖంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గంలో స్థానిక ఎ మ్మెల్యే రసమయి పాలన పూర్తిగా అసమర్ధ అవినీతి పాలనలో కూరు కుపోయిందని, అనేక అవినీతి మాఫియాలకు పాల్పడుతోందని, స్థానికే తరుడు అయిన రసమయి కి స్థానిక సమస్య లపై అవగాహన లేక ఒంటె ద్దు పోకడలతో అధికార దుర్వినియోగంతో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు గమనించాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యం లోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రజల ఆదరా భిమానాలతో అభివృద్ధిని సాధించి ప్రపంచ స్థాయిలో దేశాన్ని అగ్రస్థా నంలో నిలబడే విధంగా కృషి చేసిన మోడీ పనితీరుకు ఆకర్షితుడైన బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం కూడా అవినీతి రహిత అభివృద్ధిలో ప్రగతి సాధించా లంటే బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు ఆరెపల్లి మోహన్, ఎడ్ల జోగి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్య క్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, మాన కొండూర్ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు చిం తం వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కు చెందిన పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాల్వశ్రీరాంపూర్,అక్టోబర్ 18,మనం న్యూస్ : మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ మేడి తిరు పతి గౌడ్ రైతు సమన్వయ కమిటీ సభ్యుడు మేడి శ్రీనివాస్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. అలాగే మీర్జాంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి, పార్టీలకు చెందిన ఉయ్యాల రాకేష్,వంశీ,మహేష్,తిప్పని సతీష్,పు ల్లూరి ప్రవీణ్,కోడిదల సురేష్,బత్తిని రాజు,పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రె స్ పార్టీలో చేరుతున్నట్లు వారు అన్నారు. అలాగే ఈ ఎలక్షన్లో ఎమ్మె ల్యేగా విజయ రమణారావు గెలుపు కోసం కృషి చేస్తానని ఉపస ర్పంచ్ తిరుపతి,రైతు కమిటీ సభ్యులు మేడి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపగోని సారయ్యగౌడ్,మండల అధ్యక్షుడు గాజర వీణ సదయ్య, మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం,మేడి అశోక్, ఉయ్యాల గంగారం గ్రామకమిటీ అధ్యక్షుడు నేదు రమేష్,కాల్వ వేమారెడ్డి,మేడి సతీష్‌గౌడ్,మేడి సదానందగౌడ్,తదితరులు ఉన్నారు.

## పోయిన సెల్‌ఫోన్ అప్పగించిన ధర్మపురి ఎస్సై పి.దత్తాత్రేయ



ధర్మపురి, అక్టోబర్ 18,(మనం)న్యూస్: మండలాల్లోని రాయపట్నం గ్రామానికి చెందిన బోడకంటి రాజు తండ్రి మల్లయ్య రాజు రోజు లాగే పనిలో నిమ గ్నమై వెళుతూ ఉండగా జేబులో నుంచి అనుకో కుండా ఎక్కడో మొబైల్ సెల్ ఫోన్ పోగొట్టుకు న్నారు. ధర్మపురి పోలీష్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ధర్మపురి ఎస్సై పి.దత్తాత్రేయ సిఈఐ మొబై ల్ ఆఫ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న వ్యక్తికి బుధవారం రోజున ఎస్ఐ పి దత్తాత్రేయ కానిస్టేబుల్ అందజేశారు.

## కూష్మాండ రూపంలో అమ్మవారు



ధర్మపురి, అక్టోబర్ 18,మనం న్యూస్ : నవరాత్రుల్లో నాలుగవ రోజు కూష్మాండ అమ్మవారు గా ధర్మపురి నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరత్రోత్సవాలు కుష్మాండ అమ్మవారిగా బుధవారం రోజున భక్తులకు దర్శన మిచ్చింది. బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. శారదీయ నరవా త్రుల్లో బుధవారం నాలుగవరోజు చతుర్థి రోజున అమ్మవారు కూష్మాండ అవతారంలో దర్శనమిస్తుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు కాసర్ల వంశీ కృష్ణ,నారంబండ్ల ప్రసాద్ బాలకృష్ణ,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దుర్గామాతను దర్శించుకున్న రాజ్ ఠాకూర్



గోదావరిఖని,అక్టోబర్ 18 (మనం న్యూస్)రామగుండం ఆర్జీ వన్ ఏరియా పరిధిలోని ఓసిపి 5 లో నిర్వహించుబ డుతున్న దేవీ శరన్నవరాత్రులల్లో భాగంగా దుర్గామాతను దర్శించుకుని,అమ్మవారికి ప్రత్యేక పూజలను బుధవారం డిసిసి అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ ముస్తఫా, నాయ కులు గట్ల రమేష్, ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి, పెంచాల తిరు పతిలతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మనోహర్ రెడ్డి



వేముల వాడ, అక్టోబర్,18,( మనం న్యూస్) వేములవాడ పట్టణంలోని తిప్పా పూర్‌లో ఇటీవల మరణించిన నాగుల కమలాబాయి కుటుంబ సభ్యులను బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామ ర్శించారు. ఈ సందర్భంగా కమల బాయ్ మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు.అనంతరం తన సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కమలాకర్ రావు,మధుసూదన్ రావు, మెంబర్ దేవరాజు, సుంకపాక రాజు, రాజశేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో పరిమళించిన మహిళా వ్యాపారి మానవత్వం



ముత్తారం,అక్టోబర్ 18,మనం న్యూస్ : ముత్తారంలో పరిమళించిన మహిళా వ్యాపారి మానవత్వం ముత్తారం మండలకేంద్రంలోని కూరగ యాల వ్యాపారం చేసే గుడి స్వప్న రోజు వారి దిన చర్యలో భాగంగా ఉదయం నాలుగు గంటల సమయంలో మంథనిలోని కూరగాయాల మార్కెట్‌కు వెళ్లి హోల్‌సేల్ ధరలకు తీసుకువచ్చే క్రమంలో మంథనికి చెందిన హోల్సేల్ వ్యాపారి కుమురవెల్లి తిరుపతి కూరగాయాలను కవర లో ప్యాక్ చేస్తుండగా తన చేతికి ఉన్న తులం బంగారి ఉంగరం వేలి నుం డి జారిపోయి కవర్లో పడగా కొమరవెళ్లి తరుపతి చరవాణి ద్వారా స్వప్న ను బంగారు ఉంగరం కనపడిందా అని చెప్పి అడగగా కవర్లలో వెతుకు తుండగా ఉంగరం దొరికింది. వెంటనే మానవత్వంతో మహిళ వ్యాపారి మంథ నికి చెందిన కూరగాయాల వ్యాపారి తరుపతికి ఫోన్ చేసి దొరికిం ది అని చెప్పడంతో వ్యాపారి ముత్తారంలోని కాసర్ల గడ్డ వద్దకు రావడం తో స్వప్న ఉంగరము వ్యాపారికి అందించారు. హోల్సేల్ వ్యాపారి కొముర వెల్లి త రుపతి,గుడి స్వప్నను అభినందించారు. దొరికిన ఉంగరాన్ని బాధితునికి తిరిగి ఇచ్చినందుకు గ్రామస్థులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును అందించిన తహసీల్దార్



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 (మనం న్యూస్) : ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయంలో గాయత్రి బ్యాంకు మెట్‌పల్లి బ్రాంచ్ ఆధ్వ ర్యంలో బుధవారం బ్యాంకు ఖాతాదారు డైన బైండ్ల వినీత్ కు చెందిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయల చెక్కు తాసిల్దార్ పి ప్రసాద్, బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్లు నామిని అయినటువంటి బైండ్ల లక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని డ బ్బా గ్రామానికి చెందిన బైండ్ల వినీత్ కొన్ని నెలల క్రితం మెట్ పల్లిలో కీర్తి ఫంక్షన్ హాల్ ఎదుట జరిగిన కరెంటు షాక్ ప్రమాదంతో చనిపోయా డన్నారు.ఆయన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడైనందున ఖాతాదార ులకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందన్నారు. అతనికి సంబంధించిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయ ల చెక్కును ఆయన తల్లి నామిని అయినందున తల్లి బైండ్ల రాజలక్ష్మి కు చెక్కును అందించినట్లు వారు తెలిపారు. ఎమ్మార్వో మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతా దారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింప చేయడం చాలా మంచి పాలసీ అన్నారు. ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని అన్నారు. బ్యాంకుఅధికారులను ఎమ్మార్వో అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచడం ఖాయం
- మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, అక్టోబర్ 18 (మనం న్యూస్): అభివృద్ధి సంక్షేమం కావాలంటే బిఆర్ఎస్‌నే ఆశీర్వదించాలని, కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని కాంగ్రెస్ ను నమ్మితే నట్టేట ముంచడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి, ఉండేడా, ముంజపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రను చేపట్టగా ఆయా గ్రామాలలో మహిళలు మంగ ళ హారతులతో బతుకమ్మలతో కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పనితీరును సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేసిందని స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని రాబోయే రోజుల్లో గ్యాస్ మహిళలకు 400 రూపాయలకే ఇస్తామని, ఆసరా పింఛన్లను పెంచుతామని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రెండు లక్షలకు పెంచుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిలో నీటిగా నిలిపామని ఒక ముంచంపల్లి గ్రామంలోనే ఆరు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని



బిఆర్ఎస్ అంటే భరోసానిచ్చే పార్టీ అని సీఎం కేసీఆర్ నేతృత్వంలో మరోసారి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి సూచించారు ఈ కార్యక్ర మంలో పాలకుర్తి ఎంపీపీ వ్యాల్ల అనసూయ రామ్ రెడ్డి, సర్పంచులు గంధం లక్ష్మీనారాయణ, సుధగోని లావణ్య శ్రీనివాస్, పల్లె అశోక్ బిఆర్ఎస్ ఎన్నారై నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు అనిత, సింహాచలం జగన్, జీరెడ్డి మహేందర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ గూడ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మ్యాన రాజేశ్వరి రాయమల్లు, చుంచు మల్లేశం, బొల్లం మల్లేశం, గొల్లపల్లి మల్లేష్, రామగిరి మల్లేష్, బోయిని సతీష్, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తత గ్రామంలో యాసంగి పంటల ప్రణాళికపై అవగాహన సదస్సు



కొత్తపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) : కరీంనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన కొత్తపల్లి మండలం నాగులమల్యాల్ గ్రామంలో బుధవారం యాసంగి పంటల ప్రణాళిక పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి పంటను పరిశీలించారు. దత్తత గ్రామ ఇంచార్జి డాక్టర్ జి.ఉషారాణి సమావేశం ముఖ్య ఉద్దేశాన్ని, ముఖ్యమైన ఆరుతడి పంటల రకాలు, చిరుధాన్యాల సాగు వివరాలు తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.మంజులత రైతులను ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రోత్సాహిస్తూ పంటల వైవిధ్యత, పంట మార్పిడి, జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు గురించి సుధీర్ఘం గా వివరించారు. డాక్టర్ విజయ భాస్కర్ సీనియర్ శాస్త్రవేత్త ఆరుతడి పంటలలో చీడపీడల నివారణ చర్యలు గురించి సూచించారు. అలాగే జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి వరి పంట సాగులో మెళకువలు, వ్యవసాయంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానంప్రాముఖ్యతను తెలిపారు. తదుపరి గ్రామ సర్పంచ్ నాయిని ప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సామూహికంగా గ్రామంలో పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ఆరుతడి పంటలు వేసుకుని అధిక లాభాలు సాధించాలని తెలిపారు. అనంతరం కోరోమండెల్ ఇంటర్నే షనల్ లిమిటెడ్ సిబ్బంది,రాజేష్, కరీంనగర్ మార్కెటింగ్ మేనేజర్ మరియు అగ్రోనోమిస్ట్ శ్రీపృద్వి వారి ఉత్పతులు స్పాంట, అక్కుసి రియాల్ , నానో డి ఏ పి వాడటం , మోతాదు గురించి తెలుపుతూ రైతు లకు సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వటం జరిగింది. సదస్సు అనంతరం బోయిని శ్రీనివాస్ పత్తి పంట పరిశీలించిన అనంతరం పంటలో రసం పీల్చే పురుగులు, ఆకు మచ్చ తెగుళ్ల గమనించటం జరిగింది. ఫ్లోనికామిడ్ 0.3గ్రాముల నీటికి కలుపుకొని రసం పీల్చే పురుగుల నివారణకూ పిచికారి చేసుకోమని సూచించారు. అలాగే ఆకు మచ్చ తెగుళ్లకు టిల్ట్ 1 మిల్లీలీటర్ల నీటికి కలిపి పిచికారి చేయమని తెలిపారు. అలాగే పిండి నల్లి నివారణకు గాను ప్రొఫెనోఫోస్ 2 మిల్లీలీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి లలిత, కోరమండల్ సిబ్బంది అనిల్, ప్రేమ్, రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు రెండూ బీడీ కార్మికులకు మోసం చేసినవే

- ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్



బోధన్, అక్టోబర్ 18 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయం రంగం తరువాత బీడీ పరిశ్రమలోనే అధిక సంఖ్యలో ఉపాధిని పొందుతున్నారని, వీరిలో 90 శాతం మహిళలేనని వీరికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యా యాన్ని చేస్తున్నాయని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూని యన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ విమర్శించారు. బుధవారం మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులు అతి తక్కువ వేతనా లతో, సరిపడ పని లేక నెలలో వారం, పది పనిదినాలతో జీవితా లను వెల్లదీస్తున్నారన్నారు. కేంద్రం తెచ్చిన కోప్టా చట్టం మూలంగా ఒకనాడు ఎంతో గొప్పగా నడిచిన బీడీ ఫ్యాక్టరీల మూలంగా దానిలో ఉపాధిని పొందిన కార్మికులు నేడు పనులు లేక విలవిల్లాడుతున్నారని గుర్తు చేశారు. ఈరోజు జీఎస్టీ రూపంలో 28శాతం బీడీల పైన పన్నును రాబట్టుకుంటుందని, బీడీ కార్మికులకు పనులు లేక బాధపడుతుంటే పట్టించుకోవడం లేద న్నారు. కేంద్రంలోని మోదీ కార్మికులు కష్టపడి జమ చేసుకుంటున్న పీఎఫ్ డబ్బుల నుండి 25శాతం షేర్ మార్కెట్లో పెడుతున్నార న్నారు.ఈపీఎఫ్ పెన్షన్ పెంచాలని గత పది సంవత్సరాల నుంచి మొరపెట్టుకున్న కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ కొత్త నిర్ణయాల వల్ల ప్రస్తుతం పనిచేస్తున్న వారికి పెన్షన్ రావడం కష్టంగా మారింద న్నారు.అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్ఖానాలలో కార్మికులకు చేతినిండా పని లేనందున వారికి వచ్చే ఆదాయం తగ్గినందున అందరికీ జీవన భృతిని ఇస్తానని ప్రకటించి సగం మందికే ఇచ్చి మిగతా వారికి ఇవ్వక మోసం చేస్తుందన్నారు. కనీస వేతనాల సవరణ చేయకపోవడం వల్ల కార్మికులు అతి తక్కువ వేతనాలకే పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర పాలకుల హామీలను నమ్మి మోసపోవద్దని బి మల్లేష్ అన్నారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు

- హాజరైన ప్రముఖుల సతీమణులు



తిమ్మాపూర్, అక్టోబర్ 18 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులా పూర్ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, నుస్తులపూర్ సర్పంచ్ రావుల రమేష్ దంపతుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సతీమణి ఏర్పుల రజియా, జడ్పిటిసి సభ్యులు ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డి, ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డిలు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బుధవారం ఉద యం నుంచే ఉత్సవాల సంరంభాన్ని ప్రారంభించారు. వారు మహిళ లందరితో కలిసి బతుకమ్మను కొలుస్తూ వివిధ పూలతో బతుక మ్మల ను అందంగా పేర్చారు. అనంతరం మహిళలందరితో కలిసి ఆనందో త్సవాల మధ్య ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా సంబరాలు జరుపు కున్నారు. అనంతరం వినోద్ కుమార్ సతీమణి మాధవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ ఆడ పడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుకలో బంధాలను, అనుబంధా లను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలం గాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విశిష్టత కలిగిం ది బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి.రామకష్ణారావు, బెజ్జంకి ఎంపిపి నిర్మల లక్ష్మణ్, తిమ్మాపూర్ వైస్ ఎంపిపి సతీమణి రమదేవి, నల్గొండ సర్పంచ్ శోభ, నుస్తులాపూర్ ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి సతీమ ణి విజ య, స్థానిక ఎంపీటీసీ సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి సతీమణి వనజ, వంగల శ్రీవాణి వివిధ గ్రామల మహిళ సర్పంచులు, మహిళ ఎంపిటి సిలు మహిళ వార్డు సభ్యులు, మహిళ నాయకులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థుల ఎంపిక




కరీంనగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): రాష్ట్ర పాఠశాలల క్రీడా సమైఖ్య ఆధ్వర్యంలో అక్టోబర్19 నుండి 21 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగంలో స్థానిక పారమితఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పతాకాల అశ్విత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాఠశాలల క్రీడా సమైఖ్య ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పతాకాల అశ్విత్ అండర్ 17 బాలుర విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నుండి అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అశ్విత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన అశ్విత్‌ను పారమిత పాఠశాలల డైరెక్టర్లు వినోద్‌రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఏస్ఓడి తిరుపతి రావు, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీను నాయక్, సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



మెట్ పల్లి, అక్టోబర్ 18, ( మనం న్యూస్): పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు దంతుల ఆంజనేయులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు వేముల బృగు మహర్షిపుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ముత్యాల ఆనంద్ రెడ్డి, క్యాషియర్ ఇల్లేందుల శ్రీధర్, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులున్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డిఓ సమావేశం

వేములవాడ, అక్టోబర్ 18, (మనం న్యూస్): వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మధుసూదన్ బుధవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ను తెలియజేసీ ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. అనుమతి లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించరాదని తెలిపారు. నియమావళి ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక బృందాలతో నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను,మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి స్టాటిక్ సర్విల్లెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,18,160 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని, ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ తహశీల్దార్ ఎస్ మహేష్ కుమార్, ఎలక్షన్ నాయబ్ తహశీల్దార్ బి. శ్రవణ్ కుమార్ లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## వాగేశ్వరి కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




తిమ్మాపూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని వాగేశ్వరి కళాశాలలో బుధవారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు వివిధ పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి కోలాటాలు, ఆటపాటల మధ్య బతుకమ్మలను కొలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రటరి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ విశిష్టతను సంపాదించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు, మహిళ అధ్యాపకులకు బతుకమ్మ నిర్మాణ పోటీలను నిర్వహించి సంబరాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసారు. కళాశాల కోశాధికారి గంద్ర శోభారాణి, ముఖ్య అతిథిగా హాజరయి మహిళ అధ్యాపకులు, విధ్యార్ధులతో కలిసి ఆడిపాటి బతుకమ్మ సంబరా లను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరి డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, వి.వినోద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ శ్రీనివాస్, ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాళ్లు ఎమ్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్.రామ క్రిష్ణ, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌ల పాలనలో ప్రజాస్వామ్య హక్కుల విధ్వంసం

- ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 18, (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్‌ల పాలనలో ప్రజాస్వామ్య విలువలు, హక్కుల విధ్వంసం కొనసాగుతోందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. దేశంలో ఉపా చట్టంతో ఎన్ఐఎ దాడులతో పాటు జర్నలిస్టులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులపై కేసులు కొనసాగుతోన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి యన్.నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అక్రమ కేసులను ఎత్తివేయడంతో పాటు ఎన్ఐఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే పార్టీలు ఉపా చట్టాన్ని, ఎన్ఐఎను రద్దు చేయాలన్న డిమాండ్లను ఆయా పార్టీల మెనిఫెస్టోల్లో చేర్చాలన్నారు. ఖమ్మం నుండి మంచిర్యాల వరకు ఉన్న గోదావరి పరివాహక ప్రాంతాలలో ఎన్నికల నేపథ్యంలో సాయుధ పోలీసుల కూంబింగులను వెంటనే నిలిపి వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్దంగా నిర్వహిస్తోన్న కార్డెన్ సెర్చులు, అక్రమ అరెస్టులు నిలిపి వేయాలన్నారు. న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురా కాయస్త, హెచ్ఆర్ హెడ్ తో పాటు 85 మంది జర్నలిస్టులు, ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయి పై ఉపా కేసు నమోదు చేయడం సరైందికాదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి చుక్క గంగారెడ్డి, విరసం బాల సాని రాజయ్య, టిపిఎఫ్ మల్లాగౌడ్, అరసం లెనిన్, కె.యన్.పి.యస్. అబినవ్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, సిపియం నాయకులు యంవి.రెడ్డి , కాంగ్రెస్ నాయకులు జి.ప్రభాకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి, టి.జెఎస్. చైర్మన్ వెంకటమల్లయ్య, బిఎస్పీ నాయకులు సంజయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు ప్రారంభం

- 15 జిల్లాల నుంచి 700 మంది క్రీడాకారులు హాజరు
- అబ్బురపరిచిన చిన్నారుల యోగా విన్యాసాలు




కరీంనగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): తెలంగాణ యోగా సంఘం, కరీంనగర్ జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ పద్మ నగర్ లోని మానేరు సెంట్రల్ స్కూల్లో బుధవారం 10వ రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు తెలంగాణ వ్యాప్తంగా 15 జిల్లాల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు, 60 మంది కోచ్, మేనేజర్, టెక్నికల్ అఫీషియల్ లో హాజరయ్యారు. 8 సంవత్సరాల వయసు నుంచి మొదలుకొని 45 సంవత్సరాల లోపుతో పాటు 45 సంవత్సరాల పై వయస్సు బాల బాలికలకు, పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలను నిర్వహించారు. రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నవంబర్ 23 నుంచి 26 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో ఉన్న జాతీయస్థాయి యోగా పోటీలకు నిర్వాహకులు క్రీడాకారులను ఎంపిక చేశారు. అంతకుముందు ఉదయం ఈ పోటీలను మానేరు విద్యాసంస్థల అధినేత, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం పాట్రన్ కడారి అనంతరెడ్డి, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి కె మనోహర్ కుమారులు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాటాడుతూ దైనందిన జీవితంలో యోగాసనాలను ప్రతి ఒక్కరూ చేయాలన్నారు. సర్వరోగ నివారణ యోగ అని, ఆరోగ్యానికి యోగ ఒక ఔషధంగా పనిచేస్తుందన్నారు. మానేరు విద్యాసంస్థలు క్రీడలకు క్రీడా పోటీల నిర్వహణకు ఎల్లప్పుడు ముందుంటుందని ప్రతి సంవత్సరం ఏదో ఒక క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగా యోగా పోటీలకు కరీంనగర్ జిల్లా నాలుగోసారి ఆతిథ్యం ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. యోగాకు కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ జిల్లా మారిందని, ఇక్కడి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, యోగాసంఘం జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, రాష్ట్ర యోగ సంఘం బాధ్యులు కమలాకర్ బాలరాజుతోపాటు కోచ్లు, మేనేజర్లు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అబ్బుర పరిచిన యోగాసనాలు

రాష్ట్రస్థాయి యోగా పోటీల సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు చేసిన యోగ విన్యాసాలు యోగాసనాలు యోగ ప్రదర్శనలు ఆహుతులను పరిచాయి. తమ శరీరాలను బొంగరాల వల్లే తిప్పుతూ చేసినపలు యోగాసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 45 సంవత్సరాల వయసు పైబడిన మహిళలు, పురుషులు యోగాసనం పోటీల్లో యువతకు దీటుగా చేసిన యోగాసనాలు అలరించాయి.

### తొలిరోజు విజేతలు వీరే

8 నుంచి 10 సంవత్సరాల బాలికల విభాగంలో సిహెచ్ నితిగ్న చౌదరి, రంగారెడ్డి (ప్రథమ) జి అభిలాష రెడ్డి, నల్గొండ (ద్వితీయ) జి చేరుబ అమరిస్, నిజామాబాద్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. అదేవిధంగా బాలుర విభాగంలో కె చిన్మయ్ రెడ్డి, (రంగారెడ్డి) జి కుష్వక్ రెడ్డి (హైదరాబాద్) జి మన్విత్ రామ్ (కరీంనగర్)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

## శాఖాంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

ఇల్లందకుంట, అక్టోబర్ 18, (మనం న్యూస్): దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శాకాంబరీ దేవి, అన్నపూర్ణాదేవిగా భక్తులకు దుర్గాదేవి దర్శనమిచ్చింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దేవి మండపం వద్ద గ్రామంలోని ప్రజలందరూ వారు పండించిన వివిధ కూరగాయలతో దుర్గాదేవిని అతి సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో కట్టంగూరి రామ్ స్వరన్ రెడ్డి, స్వాములు కౌశిక్, సాయికుమార్, హరీష్, దుర్గాప్రసాద్, విజయబాబు, రమేష్, నరేష్, రవికిరణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ కాదు.. ఆయన ఎలక్షన్ గాంధీ



బోధన్, అక్టోబర్ 18 (మనం న్యూస్): రాహుల్ గాంధీ ఆయన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చి ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి తర్వాత కనిపించకుండా పోతారని ఎద్దేవా చేశారు. తెలంగాణ చాలా జాగరూకతతో వ్యవహరించే సమాజమని, తెలంగాణా ప్రజలు చైతన్యం కలిగిన ప్రజలని, ఇక్కడి సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టవద్దని చెప్పారు. బుధవారం బోధన్‌లో మీడియాలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ బలంగా ఉన్న కారణంగానే ఎక్కడెక్కడి నాయకులో ఇక్కడికి వస్తున్నారన్నారు. మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చారని,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, వచ్చే వారందరికీ స్వాగతం చెబుతున్నామని, వచ్చి ఏం చెప్తారో చెప్పాలని, టూరిస్టుల్లాగా వచ్చి వెళ్లాలని వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో పచ్చబడ్డ పొలాలను చూడాలని, మంచిగైన కాలువలను, నిండుకుండలా ఉన్న ఎస్సారెస్పీని చూడాలన్నారు. 65 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో అవసరం లేదని తేల్చి చెప్పారు.'రాహుల్ గాంధీ వస్తారట స్వాగతం, వచ్చి అంకాపూర్ చికెన్ రుచి చూడండి, డిచ్పల్లి రామాలయాన్ని సందర్శించండి, బోధన్ వచ్చి ఆథిత్యాన్ని స్వీకరించండి,కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణాన్ని మాత్రం చెడగొట్టకండి' అని సూచించారు. 65 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో నిజామాబాద్ జిల్లాలో కేవలం ఒక్క బిసి సంక్షేమ హాస్టల్ మాత్రమే ఉండేదని, సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 హాస్టళ్లకు పెంచారని చెప్పారు.రాష్ట్రంలో బీసీలు ఎంతమంది ఉన్నారో, వాళ్ల స్థితిగతులు ఏమిటో తెలుసు కాబట్టే ఇవన్నీ చేసుకోగలిగామని అన్నారు. ఇవ్వాళ్ళ రాహుల్ గాంధీ వచ్చి బీసీల కులగణన చేయాలంటూ కొత్తగా మాట్లాడుతున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ వచ్చి తమకు ఏమీ చెప్పనవసరం లేదని,అధికారంలోకి వచ్చిన వెంటనే తాము బీసీలకు పెద్దపీట వేశామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంటే బీసీల ప్రభుత్వం అని స్పష్టం చేశారు.దాదాపు 8 వేల మంది బీసీ బిడ్డలకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ విదేశాల్లో వారి చదువుకు తోడ్పడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం మాటలు మాట్లాడే వాళ్లను నమ్ముదామా లేకపోతే ఎన్నికలు లేకున్నా కూడా మీకోసం అండగా నిలబడే సీఎం కేసీఆర్ ని నమ్ముదామా అన్నది ప్రజలే ఆలోచించాలని కోరారు. గతమంతా కరువు కాటకాలతో అల్లాడిన తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సస్యశ్యామలం చేశారని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో పెద్ద నాయకుడు అని చెప్పుకునే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ రైతులు సాగునీటి కోసం పడిన కష్టాలు మర్చిపోలేమన్నారు. ఒక బోధన్ నియోజకవర్గంలోని 53 వేల మంది రైతులకు రైతుబంధు వస్తోందని చెప్పారు. గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని పునః సమీక్ష చేసుకొని ఇంకా అభివృద్ధి సంక్షేమ ఫలాలను పెంచుకోవాలని నిర్ణయించి సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. మేనిఫెస్టోను చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు మైండ్ బ్లాంక్ అయిందని అన్నారు. తెలంగాణకు రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల గురించి పార్లమెంటులో ఎందుకు మాట్లాడలేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును విమర్శిస్తూ పార్లమెంటులో ప్రధాని మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని అడిగారు. గత పది సంవత్సరాలలో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం అడుగడుగున అన్యాయం చేస్తున్న ఒక్కరోజు కూడా రాహుల్ గాంధీ ప్రశ్నించలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమేర్, బిఆర్ఎస్ పాల్గొన్నారు.


## బిజెపితోనే అభివృద్ధి, సంక్షేమం

మంచిర్యాల, అక్టోబర్ 18 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ పాలనలోనే సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం కొనసాగుతుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి మద్దతివ్వాలని వెరబెల్లి స్రవంతి రఘునాథ్ కోరారు. బుధవారం స్థానిక 5వ వార్డు శ్రీశ్రీ నగర్ లో ఉదయం ఆమె ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి వార్డుల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఆ పథకాలు చిట్ట చివరి వ్యక్తి వరకు అందాలంటే రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలకు వివరించారు. మంచిర్యాల పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే , అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని హరికృష్ణ, జొగుల శ్రీదేవి, పల్లి రాకేష్, ప్రభ, స్వప్న, అశోక్, కమెర అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

- గరుడ వాహనంపై వైష్ణవీ అలంకరణలో అమ్మవారి దర్శనం



కరీంనగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గామాత నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గోవ రోజైనా బుధవారం దుర్గాభవానీ అమ్మవారు వైష్ణవీ అలంకరణలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుషష్ట్యుపచార పూజ, చండీ హోమం, కుంకుమ పూజలు, కన్యాసువాసినీ పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారె పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు సిగ్గుచేటు

- కరీంనగర్‌లో గంగుల అరాచక పాలన సాగుతోంది
- కేసులు ఎత్తివేయకపోతే ఉద్యమం తప్పదు
- సిపిఐ నాయకులు




కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 18, (మనం న్యూస్): సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతోన్న జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక ప్రకటనలో విమర్శించారు. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ అరాచక పాలన సాగిస్తూ, జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మంత్రి పంపిణీ చేసిన నివేశనా స్థలాల్లో తమకు రాలేదన్న ఆవేదనతో సోషల్ మీడియాల్లో జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. మంత్రికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో, పత్రికల్లో కథనాలు వచ్చినా సంబంధిత జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తుండడం సరైంది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. మంత్రి గంగుల కమలాకర్ ఏదో భయంతోనే జర్నలిస్టులపై కేసులు నమోదు చేయిస్తున్నారని సురేందర్‌రెడ్డి, రాజులు పేర్కొన్నారు. వెంటనే జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

## జాతీయ కరాటే జడ్జి-ఎగా అబ్దుల్ మన్నాన్



వేములవాడ, అక్టోబర్ 18, (మనం న్యూస్): కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023 సంవత్సరానికి గాను జాతీయ కరాటే రిఫరీ కోసం వరల్డ్ కరాటే ఫెడరేషన్ కొత్త పద్ధతిలో పరీక్షలు నిర్వహించారు.వివిధ రాష్ట్రాల నుండి 300 మంది కరాటే మాస్టర్లు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్ట్,కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్ పరీక్షల్లో పాల్గొని కరాటే జడ్జి – ఎగా అర్హత సాధించారు.అనంతరం అబ్దుల్ మన్నాన్‌కు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి షిహాన్ రజనీష్ చౌదరి సర్టిఫికెట్స్ అందజేశారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన మన్నాన్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శి రజిని చౌదరి, తెలంగాణ రిఫరీ కమిషన్ చైర్మన్ సెన్సాయ్ పాపయ్య, సురభి వేణుగోపాల్,గౌరు రాజిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.నరేందర్, కోశాధికారి సాయికుమార్ లు ప్రశంసించారు.

